# تعريف بالقرآن الكريم )للحرمين(

# పవిత్ర ఖుర్ఆన్ పరిచయం

## పవిత్ర ఖుర్ఆన్ పరిచయం

మస్జిదె హరామ్ మరియు మస్జిదె నబవి లలో ధార్మిక పరమైన వ్యవహారాల విభాగానికి చెందిన శాస్త్రీయ కమిటీ.

## దివ్యఖుర్ఆన్ అంటే ఏమిటి?

మస్జిదె హరామ్ మరియు మస్జిదె నబవి లలో ధార్మిక పరమైన వ్యవహారాల విభాగానికి చెందిన శాస్త్రీయ కమిటీ.

అనంత కరుణామయుడు అపార కరుణా ప్రధాత అయిన అల్లాహ్ పేరుతో

అల్ ఖుర్ఆనుల్ కరీమ్ అనేది సకల లోకాల ప్రభువు మరియు సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క వాక్కు. మానవాళికి వారి సృష్టి ఉద్దేశ్యాన్ని స్పష్టంగా తెలియజేసేందుకు గానూ మరియు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ వారికి సుఖసంతోషాలు ప్రసాదించే సన్మార్గం వైపు మార్గదర్శకత్వం చేసేందుకు గానూ, మరణానంతరం ఎదుర్కోబోయే శాశ్వతమైన దుఃఖం నుండి వారు విముక్తి పొందేందుకు గానూ, ఆయన దానిని తన అంతిమ ప్రవక్త మరియు సందేశహరుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింప చేసాడు. ఇది అవతరింప జేయబడిన దైవగ్రంథాల పరంపరలో చిట్టచివరిది, పూర్వగ్రంథాలను ధృవీకరిస్తున్నది మరియు వాటి షరియత్ (చట్టాలను) రద్దు చేస్తుంది.

పవిత్ర ఖుర్ఆన్  ఒక శాశ్వత సూచన మరియు అద్భుతం. ఇది అల్లాహ్ యొక్క అంతిమ సందేశహరుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రవక్తత్వానికి ఒక దృఢమైన నిదర్శనం. అల్లాహ్ మానవాళిని మరియు జిన్నాతులను ఇలాంటి దానిని (ఖుర్ఆన్ ను పోలిన దానిని తయారు చేసి) తీసుకు రావాలని సవాలు చేశాడు, దానిలోని కనీసం ఒక అధ్యాయాన్ని పోలినదైనా సరే. అయినప్పటికీ, వారు అలా చేయలేక పోయారు.

ఖుర్ఆన్ 1400 సంవత్సరాల క్రితం అవతరించినప్పటి నుండి ఇప్పటి వరకు వక్రీకరణకు లేదా మార్పులకు గురికాలేదు. అది అవతరించిన అరబిక్ భాషలోనే సంరక్షించబడుతుంది. ఎందుకంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దానిని అంతిమ ఘడియ వరకు సంరక్షించే బాధ్యతను స్వయంగా తీసుకున్నాడు.

పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం ధర్మం యొక్క ప్రధాన మూలాధారం. ఇది అన్ని సమయాలలో మరియు అన్ని ప్రదేశాలలో మానవ జీవితాన్ని నియంత్రించే, శాసించే మరియు పరిపాలించే దైవిక చట్టం. ఇది సకల లోకాల సృష్టికర్త అయిన అల్లాహ్ ను మాత్రమే ఆరాధించమని పిలుపునిస్తుంది. మానవుడు తన ప్రభువు గురించి మరియు తన అసలు ధర్మాన్ని గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఏమిటో చూపిస్తుంది. విశ్వ సృష్టి ఆరంభం, మానవ సృష్టి యొక్క దశలు, భూత భవిష్యత్తుల గురించి తెలుపుతుంది; పూర్వ ప్రవక్తల (అలైహిమ్ అస్సలాం) గాథల గురించి, అల్లాహ్ వారికి ఎలా సహాయం చేసాడో మరియు వారి శత్రువులను ఎలా నాశనం చేసాడో తెలుపుతున్నది. ఇంకా ఇది ఆరాధనల మరియు లావాదేవీల

నియమ నిబంధనలను గురించి తెలుపుతుంది; ప్రశంసనీయమైన నైతిక విలువల వైపు పిలుపునిస్తుంది; ఖండించదగిన చెడు అలవాట్లు, దుర్గుణాలకు వ్యతిరేకంగా హెచ్చరికలను చేస్తుంది; ఇంకా విశ్వాసుల శాశ్వత నిలయం స్వర్గమని, పాపం చేసే వారి మరియు అవిశ్వాసుల శాశ్వత నిలయం నరకమని తెలియజేస్తుంది; ఇంకా పరలోకంలోని భవిష్యత్తు గురించి కూడా ఉంది.

ఈ మహా దివ్యగ్రంథం యొక్క ప్రాముఖ్యత కారణంగా, అల్లాహ్ దానిని అరబీ భాషలో పంపాడు మరియు దానిని మానవాళికి తెలియ జేయమని ఆదేశించాడు; ప్రియమైన పాఠకులారా! - దాని అవగాహనను సులభతరం చేసేందుకు మరియు దానితో గట్టి సంబంధం ఏర్పరుచు కునేందుకు వీలుగా, మీ భాషలో దాని భావార్థం యొక్క అనువాదాన్ని మీకు అందించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నది. ఏదేమైనా అనువాదం ఎంత ఖచ్చితమైనది అయినప్పటికీ, అది మానవ శక్తికి మించిన పనే మరియు పవిత్ర ఖుర్ఆన్ లో ప్రస్తావించబడిన అద్భుత వచనాల గొప్ప అర్థాలను ప్రదర్శించేంత స్థాయికి చేరుకోజాలదు. అందువలన దానిని చక్కగా అర్థం చేసుకునేందుకు, మీరు అరబీ భాషను నేర్చుకోవాలని మేము గట్టిగా సిఫారసు చేస్తున్నాము.

ప్రవక్తలపై శాంతి కురుయుగాక మరియు సకల ప్రశంసలు, కృతజ్ఞతలు కేవలం సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కే శోభిస్తాయి.

ఇక్కడ QR కోడ్ ద్వారా మీ భాషలో పవిత్ర ఖురాన్ యొక్క భావార్థాల అనువాదాన్ని చూడవచ్చు.

# విషయసూచిక

పవిత్ర ఖుర్ఆన్ పరిచయం ........................................................ 2

దివ్యఖుర్ఆన్ అంటే ఏమిటి? ...................................................... 2

te445v1.2 - 06/09/2026